# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 26 | జూలై | 2025 | పేజీలు: 6




ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య పరిరక్షణ అవగాహనకు ప్రోత్సాహం

6

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో
# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడికి సన్మానం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన
- ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- ముక్రాబి, నవేగాం గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

6




## మానవ అక్రమ నిర్మూలనకు ప్రజ్వల ఎన్జీవో కృషి ప్రశంసనీయం

ఏఎస్పీ చిత్తరంజన్

5



## ప్రజా పాలనలో రేషన్ కార్డులది నిరంతర ప్రక్రియ

శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

3

## నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికే

# జాబ్ మేళా

- మెగా జాబ్ మేళాను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ఈ జాబ్ మేళా ద్వారా వెయ్యి మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం
- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అ ధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యం, వ్యవసాయం అభివృద్ధికి ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేం ద్రంలోని జెసిఎన్ ఫంక్షన్ హాల్లో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆ త్రం సుగుణక్క ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మే ళాకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మిగతా 2లో..



# నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికే జాబ్ మేళా

(మొదటి పేజీ తరువాయి... )

టిపిసిసి ఉపాధ్యక్షు రాలు ఆత్రం సుగుణక్కతో కలి సి జాబ్ మేలను ప్రారంభించి పలువురికి ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మల్లెపూల నర్స య్య, శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ నిరుద్యోగుల కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు రాలు ఆత్రం సుగుణక్క జాబ్ మేళాను నిర్వహించడం అభి నందనీయమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పా లనలో ఒక్క డీఎస్సీ కూడా వే యలేదని ఆరోపించారు. రా ష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే డీఎస్సీ వేసి ఉపాధ్యా యులను నియమించడం జరి గిందని, 60 వేల ప్రభుత్వ ఉ ద్యోగాలు భర్తీ చేయడం జరిగిం దని తెలిపారు. అనంతరం సు గుణక్క మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యో గులను మోసం చేసిందని ఆరో పించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ కుండా అంబానీ, ఆధానీలకు దేశ ఆర్థిక వ్యవస్థను దోచిపెడు తుందని మండిపడ్డారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాల నలో ఉద్యోగ, ఉపాధి లేక నిరు ద్యోగులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉండేదని,కాంగ్రెస్ ప్ర భుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువ తీ యువకులకు ఉద్యోగ, ఉపా ధి కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా



రిజర్వేషన్లు అమలు చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి ఉన్నారని తెలి పారు. ఏ ప్రభుత్వం కూడా అం దరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వ టం సాధ్యం కాదు కాబట్టి పద వ తరగతి, ఇంటర్మీడియట్ చ దివిన యువకులు కూడా ఉ ద్యోగాలు పొంది అమ్మా నాన్న లకు భారం కాకుండా బత కా లనే ఉద్దేశంతో మెగా జాబ్ మే ళా ఏర్పాటు చేయడం జరిగిం దని, ఈ మేళాలో ఉద్యోగ అవ కాశాలు పొంది స్వేచ్ఛగా మీ అ మ్మా నాన్న లతో సంతోషంగా ఉండాలని కోరారు.ఈరోజు 50 కంపెనీల్లో వెయ్యి మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు క ల్పించబోతున్నామని, వారం రోజుల్లో అందరికీ నియామక పత్రాలు అందిస్తామని పేర్కొ న్నారు. ఎవరికైతే ఉద్యోగం సా ధించాలనే లక్ష్యం ఉందో వారం దరికీ ఉద్యోగం కల్పించే బాధ్య త తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫా బాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్, ఇచ్చోడ మార్కె ట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్, ఐఎన్టీయూసీ జిల్లా అ ధ్యక్షుడు మునిగల నర్సింగ్, జి ల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, ఎస్టీ సె ల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాద వ్, మైనార్టీ సెల్ బోథ్ నియోజ కవర్గ అధ్యక్షుడు





ముస్తఫా,కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు అశ్విన్ రెడ్డి, యూత్ కాం గ్రెస్ నార్నూర్ మండల వైస్ ప్రె సిడెంట్ షైక్ మహ్మద్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు ధర్మపురీ శేఖర్, కరుణా కర్, లోకండె దేవ్ రావు, లోకేం దర్, కాంగ్రెస్ నాయకులు శేష రావు, గంగారాం, తిరుపతి, సే వాదల్ రాష్ట్ర నాయకుడు వి లాస్, ఇందిరా ఫెల్లోషి సభ్యు లు కనక ప్రతిభ,సింధు, పద్మ, పలువురు కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు తది త రులు పాల్గొన్నారు.

---

జిల్లా ఉపాధి కల్పన సంస్థ ఆధ్వర్యంలో

## త్వరలో జిల్లాలో మెగా జాబ్ మేళా

- విజయవంతం చేసేందుకు ఉద్యోగులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25 (ప్రజాజ్యోతి):** జిల్లా ఉపాధి కల్పన సంస్థ ఆ ధ్వర్యంలో త్వరలో ఆదిలాబా ద్ జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, దీనికి ప్రభుత్వ ఉద్యోగులు, అధికా రులు విజయ వంతం చేసేం దుకు కృషి చేయాలని, జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా నిరుద్యోగులను ప్రోత్సహించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అతి త్వరలో నిర్వ హించనున్న మెగా జాబ్ మేళా పై శుక్రవారం ముందస్తు సమా వేశం నిర్వహించారు. తెలం గాణ ప్రభుత్వ టాస్క్ ఆర్గనైజే షన్, టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్ ప్రదీప్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ మెగా జా బ్ మేళా కార్యక్రమానికి సం బంధించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం తన ఛాంబర్ లో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో ఆయ న మాట్లాడుతూ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యం లో అతి త్వరలో జరగనున్న జాబ్ మేళా ద్వారా దాదాపు 20 ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు వివిధ రంగాలలో ఉద్యోగ అవ కాశాలు కల్పించనున్నట్లు పే ర్కొన్నారు. ఎస్సెస్సి నుండి పిజి వరకూ చదువుకున్న అర్హ త కలిగిన యువతకు టెక్నిక ల్, నాన్ టెక్నికల్ రంగాల్లో ఉ ద్యోగ అవకాశాలు లభించ ను న్నాయని తెలిపారు.అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సంబంధిత అధికారులు, డిగ్రీ క ళాశాల ప్రిన్సిపల్స్, ఇతర సం స్థల ప్రతినిధులు కృషి చేయా లని ఆయన సూచించారు. ఆ సక్తి గల అభ్యర్థులను ప్రోత్స హించి జాబ్ మేళాలో భాగస్వా మ్యం కల్పించేలా చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పద్మభూషణ్ రావు, జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, డిఆర్ డిఓ ప్రతినిధి రవీం దర్, ఉమ్మడి జిల్లా మేనేజర్ సాయి కుమార్, డిపిఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ సీవీయ న్ రాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిప ల్స్, తదితరులు పాల్గొన్నారు.

---

## ఆయిల్ పామ్ కలెక్షన్ సెంటర్‌లో గెలల కోత

**ఖానాపూర్ రూరల్ , జూలై 25 (ప్రజాజ్యోతి):**ఖానాపూర్ మండలం సత్తెనపల్లి లో కొత్తగా ప్రారంభించిన ఆయిల్ పామ్ కలెక్షన్ సెంటర్ ను సంబంధిత అధికారులు శుక్రవారం సందర్శించారు . కడెం ఖానాపూర్ మండలాల రైతులు గెలలు కలెక్షన్ సెంటర్ లో ఇచ్చేసి వెళ్లడం జరిగిందని కోసిన గెలలను రైతులు కలెక్షన్ సెంటర్ లో అప్పగించగా తదుపరి రైతు వారీగా ఆయిల్ పామ్ గెలల పరిమాణాన్ని బట్టి వారం రోజుల లోపు రైతు ఖాతలో డబ్బులు డిపాజిట్ అవ్వడం జరుగుతుందని ఉద్యాన శాఖ అధికారిని ఎం.స్పందన ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ మనోజ్ క్లస్టర్ ఆఫీసర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.



---

## మంత్రి వివేక పిఏ రమణా రావుపై చర్యలు తీసుకోవాలి

### చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన రాజా రమేష్

**చెన్నూరు, జూలై 25 (ప్రజాజ్యోతి):** చెన్నూర్ నియోజకవర్గంలో దళిత నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తూ,బురద చల్లే ప్రయత్నం చేస్తున్న అగ్రకులానికి చెందిన దళిత మంత్రి వివేక్ వెంకటస్వామి పిఎ రమణా రావుపై వెంటనే కేసు నమోదు చెయ్యాలని డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు. దళిత సంఘాలను ఎర వేసి మంత్రి పదవి సంపాదించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి దళితులపై అగ్రకులాల వారితో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేయించడం యావత్ దళిత సమాజానికే సిగ్గుచేటు అని ఆయన అన్నారు. చెన్నూరు మున్సిపాలిటీలో ఉన్న పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ని కలిసి రమణా రావు పైన ఫిర్యాదు ఇచ్చి తనపైన కేసు నమోదు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో పేపర్ కట్టింగ్స ఫార్వర్డ్ చేసినందుకు బీఆర్ఎస్ కార్యకర్తలపైన కేసులు నమోదు చేసిన పోలీస్ శాఖ వారు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూస్తామని ఒక్కవేల మంత్రి అధికారానికి తలొగ్గి తగు న్యాయం చెయ్యక పోతే రామగుండం సిపి గారికి కంప్లైంట్ ఇచ్చి పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దళితులపై జరిగుతున్న దాడులను ఆపాల్సిన స్థానంలో ఉండి మంత్రి వివేక్ వెంకటస్వామి అగ్రకులాలకు కొమ్ము కాస్తూ తన పిఏలతో దళితులపై కక్షపూరితంగా అసత్యపు ప్రచారాలు చేయించడం బాధాకరమని, ఇలాంటి సంఘటనలు మరల జరిగితే తగిన బుద్ధి చెబుతామని రాజా రమేష్ అన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి చేతనైతే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని,



ఎన్నికల సమయంలో తన ఇచ్చిన సొంత మేనిఫెస్టో అమలు అయ్యేటట్టు చూడాలని, మీడియా చేతిలో ఉందని దళితులపై అసత్యపు ప్రచారాలు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాజా రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నవాజ్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, కోటపల్లి పాక్స్ చైర్మన్ సాంబాగౌడ, టీబీజీకేఎస్ నాయకుడు సంపత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరిఫ్, సురేష్ రెడ్డి, మహేందర్, జడల మల్లేష్, నాయాబ్, కొప్పుల రవీందర్, భారతి, దేవేందర్, మనోహర్, బీమన్న, జల్లు, నాయీమ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో తెలంగాణ వాటాను వదులుకునే ప్రసక్తే లేదు



**నార్నూర్ జూలై 25 (ప్రజాజ్యోతి):** లిస్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు నార్నూర్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్టుపై అవగాహన నిర్వహించారు. గోదావరి నదిలో తెలంగాణ వాటాను వదులుకునే ప్రసక్తే లేదు అని బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. నర్నూర్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టు, పై అవగాహన కార్యక్రమం నిర్వహించరు ఈ సందర్భంగా ధరణి రాజేష్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై ఊరుకునేది లేదు అని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మనకు జరుగుతున్న అన్యాయంపై ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించాలని తెలిపారు. కెసిఆర్ సారథ్యంలో నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని, రాష్ట్రం సహకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని మ-ణిహారంగా తయారైందని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని, ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంలో తెలంగాణ విద్యార్థి లోకం ఏకమై గోదావరి నది నుండి బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దోపిడీ చేసే 200 టీఎంసీల నీళ్లను కాపాడుకోవాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు,కేంద్ర జల సంఘం అనుమతుల్లేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించారదని, కానీ ఏపీ సీఎం చంద్రబాబు ఇవేవి లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునరుభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని, విద్యార్థి సమాజం మేల్కొని బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని కోరారు. బిఆర్ఎస్వి, బిఆర్ఎస్ నాయకులు సూర్యవంశి శేషు రాథోడ్ శివాజీ బోస్లె సంతోష్ ప్యాక్స్ చైర్మన్ ఆడే సురేష్ పట్టణ అద్యక్షులు ఫెరోజ్ ఖాన్ జడే దయానంద్ విలాస్ పవర్ మోహన్ ఆడే సుభాష్ పాల్గొన్నారు.

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో
# నేడే ఇచ్చోడలో మెగా జాబ్ మేళా




**ఇచ్చోడ రూరల్, జూలై 25 (ప్రజాజ్యోతి):** బోథ్ నియోజక వర్గం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో నేడు ఇచ్చోడ మండల కేంద్రంలో మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నారు. నిరుద్యోగులకు ఉ పాధి కల్పించే లక్ష్యంతో ఈ జా బ్ మేళాను నిర్వహించ నున్న ట్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తె లిపారు. దాదాపు 60 వరకు ప్ర ముఖ కంపెనీలు ఈ జాబ్ మే ళాలో పాల్గొంటున్నాయని, విద్యార్హతలు బట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఇ చ్చోడ మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో ఈ జాబ్ మేళా జరుగుతుందని, జా తీయ అంతర్జాతీయ ప్రముఖ కంపెనీ యజమానులు నిరుద్యోగులకు విద్యార్హతలను బట్టి స్వయానా ఉద్యోగఅవకాశాలు కల్పిస్తారని, దాదాపు 1000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ జాబ్ మేళానిర్వ హించడం జరుగుతుందని నిరుద్యోగులు ఈఅవకాశాన్నిస ద్వినియోగం చేసుకోవాలని, అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఉదయం10 గం టల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగు తుంద ని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ జాబ్ మేళా గురించి నిరుద్యోగులకు వివరించి ఈ జాబ్ మేళాకు పంపించాలని, ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ అవకా శాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు.

# గౌరవ వందనాన్ని అందుకున్న రాథోడ్



**నార్నూర్, జూలై 25 (ప్రజాజ్యోతి):** మండలంలోని తడిహడప్నూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్టార్ చిల్డ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు బాల్యము నుండే నాయకాత్యా లక్షణాలు పెంపొందించుటకు పాఠశాలలోని విద్యార్థులకు 4 హౌస్లుగా విభజించి ప్రతి హౌసెస్ లో కెప్టెన్ వైస్ కెప్టెలను మంగళవారం ఏనుకున సందర్భంగా శుక్రవారం ఎన్నికైన విద్యార్థులకు ప్రమాణ స్వీకారం మరియు వారి బాధ్యతలు, కర్తవ్యాలను పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు బలిరామ్ రాథోడ్ సమక్షంలో కార్యక్రమ నిర్వాహకుడు రవిదర్ రాథోడ్ పీడీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఎన్నికైన విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు గౌరవ వందనాని అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు కుమ్ర తనజీ,నగోరవ్ ,డీప్ సింగ్ జాధవ్, శ్రీనివాస్ రాథోడ్, పవర్ విజయ్ కుమార్,కోడిపక సతీష్, సంజు జాధవ్ , కంప్యూటర్ ఐసిటీ మిలింద్ కంబ్లే , సిఆర్టీలు వసంత, దీపాక్షి , తదితరులు ఉన్నారు.

# చెరువును తలపిస్తున్న రెండోవార్డు వీధులు

**బెల్లంపల్లి, జూలై 25 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బీబెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు ఇందిరమ్మ కాలనీలోని వీధులు చెరువులను తలపిస్తున్నాయి. కాస్త వర్షం కురిసింది అంటే చాలు దారులన్నీ నీటితో నిండిపోతున్నాయని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. సరైన మురికి కాలువ వ్యవస్థ లేకపోవడంతోనే కాలనీలో నీరు నిలుస్తోందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు దృష్టి తీసుకెళ్లిన వారు స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# తప్పి పోయిన బాలున్ని కుటుంబ సభ్యులకు అప్పగించిన బ్లూకోట్



**బెల్లంపల్లి, జూలై 25 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఏఎంసీ ఏరియాలో శుక్రవారం సాయంత్రం తప్పి పోయిన బాలున్ని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ బ్లూ కోట్ సిబ్బంది రాంప్రసాద్, ప్రవీణ్ కుమార్ బాలుని తల్లి తండ్రుల వివరాలను తెలుసుకొని వారికి అప్పగించారు. ఈ సందర్భంగా బాలుని కుటుంబ సభ్యులు బెల్లంపల్లి పోలీసులు,బ్లూ కోట్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# వీధి కుక్కల స్వైర విహారం

## కాగజ్ నగర్ శ్రీనగర్ కాలనీలో వీధి కుక్కల బెడద
## మున్సిపల్ అధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్



**కాగజ్ నగర్ రూరల్, జూలై 25 (ప్రజాజ్యోతి):** కాగజ్నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటి ఉనికి స్థానికులకు నానా ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం స్కూళ్లు వెళ్లే పిల్లలపై వీధికుక్కలు దాడి చేసేందుకు ఉండడం వల్ల పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు వాహనదారులపై కూడా వీటి ఆగడాలు పెరిగాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో బైక్ పై పోయే వారికి వీధికుక్కలు గుంపులుగా ఎదురవస్తుండటం మూలంగా ప్రమాదాలకు తావు ఏర్పడుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీలో తిరుగుతున్న కుక్కలను పకడ్బందీగా పట్టుకుని వాటిని తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొంటున్నారు.

# ప్రజా పాలనలో రేషన్ కార్డులది నిరంతర ప్రక్రియ

- **పదేళ్ల బిఆర్ఎస్‌లో ఒక్కకొత్త రేషన్ కార్డు ఇవ్వని వాళ్ళ విమర్శించేది**
- **సన్నబియ్యంతో కుటుంబాలు చల్లగుండాలి**
- **ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జ పటేల్**



**ఖానాపూర్, జూలై 25 (ప్రజాజ్యోతి):** పదేళ్ల కెసిఆర్ టిఆర్ఎస్ పాలనలో ఒక్క వ్యక్తికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వని వ్యక్తులు నేడు విమర్శించడం విడ్డూరంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో లబ్దిదారులకి రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ తెలిపారు నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో జ్యోతి ఫంక్షన్ హాల్లో శుక్రవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలకు చెందిన 1847 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు గత ప్రభుత్వంలో పాడైన దొడ్డబియ్యం కాకుండా సన్నబియ్యం పంపిణీ ప్రజలు చల్లంగా తిని ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని బొజ్జు పటేల్ కోరారు

### *60 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ*

కొత్త రేషన్ కార్డుల పంపిణీ అనంతరం జిల్లా కలెక్టర్‌తో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే బుజ్జి పటేల్ 60 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులనుఅందచేశారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ,తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. కులవృత్తుల,సామాన్య ప్రజలను అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ తహసిల్దార్ రాజమనోహర్ రెడ్డి,ఎంపీడీవో హుమర్ షరీఫ్,పొనకల్ సింగల్ విండో చైర్మన్ అల్లం రవి,జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీనారాయణ,ఫసిహుల్లా, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్,ఎమ్మారైలు గంగరాజు భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

*జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో...*

## గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం ఉద్యోగుల బదిలీలకు కౌ న్సిలింగ్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, తెలంగాణ ముఖ్య కార్యని ర్వాహణ అధికారి సూచనల మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో 24 మంది ఏపిఎంలకి బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని 17 మండలాలకి ఏపిఎంలు, 2 స్వెఫ్ బ్లాక్‌లకు ఇద్దరు ఏపిఎంలను, 5 ఏపిఎంలను డిఆర్‌డిఏ కార్యాలయంలో 5 గురు ఏపిఎంలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి

**ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

*గ్రామపంచాయతీ భవన నిర్మా ణ పనులకు శంకుస్థాపన*



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25 (ప్రజాజ్యోతి):** గ్రామాలు అభివృద్ధి చెందిన నప్పుడే దేశాభివృద్ధి చెందు తుందని, గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ముధోల్ ఎమ్మెల్యే రామా రావు పటేల్ అన్నారు. లోకేశ్వరం మం డలంలోని అర్లి గొడిసెర, నరసింహ నగర్, తండా గ్రామా లలో ఒక్కొక గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల కింద మంజూరైన రూ.20 లక్ష లతో నూతనంగా నిర్మించ ను న్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూ మి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రతి గ్రామానికి పంచా యతీ భవనం ఒక కేంద్ర బిందు వుగా ఉంటుందని, గ్రామపం చాయతీ భవనం గ్రామ అభి వృద్ధి ప్రజల అవసరాలను తీర్చేదిశగా గ్రామపంచాయతీ కార్యాలయం ఉంటుంద న్నా రు. గ్రామస్థాయిలో మౌలిక వసతుల కల్పనతో గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయ డమే లక్ష్యంగా వెళ్తున్నామని అన్నారు. గ్రామపంచాయతీ భ వనాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సేవలోకి తీసుకురా వాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, త దితరులు ఉన్నారు.

## బెల్లంపల్లి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శాసనసభ్యులు



**బెల్లంపల్లి, జూలై 25 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపుపై వివరణ ఇచ్చారు.

### ఇంజినీర్ ట్రైనీ ఉద్యోగుల పునర్నియామకానికి

# సింగరేణి యాజమాన్యం అంగీకారం



**రామకృష్ణాపూర్, జూలై 25 (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ విషయంపై గురువారం (24న) హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ జేఎంఈటీలు విధులకు గైర్హాజరు కావడం, అవస రమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. కాగా వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ 2024 సంవత్సరం నవంబర్‌లో జరిగిన డైరెక్టర్ స్థాయి నిర్మాణాత్మక సమావేశం లోనూ, ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో ఛైర్మన్ స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించడం జరిగింది. దీనిపై గత జూన్ 27వ తేదీన డైరెక్టర్ పా స్థాయిలో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి ఒక ద్వైపాక్షిక అంగీకారానికి రావడం జరిగింది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడం జరిగింది. ఒప్పంద కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)డి.శ్రీనివాసులు, సింగరేణి సంస్థ తరఫున డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జీఎం సి.పి.పి ఎ.మనోహర్, జీఎం పర్సనల్ కవితా నాయుడు, హెచ్ ఓడి (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం తరఫున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, నాయకులు కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి.రావు పాల్గొన్నారు .

## కేంద్ర నిధుల ద్వారానే గ్రామాల అభివృద్ధి

*కసరి ఆంజనేయులు గౌడ్*



**వాంకిడి, జూలై 25 (ప్రజాజ్యోతి):** కొమరం భీం జిల్లా. రెబ్బెన మండలం. గోలేటి గౌతం నగర్ లో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, కేంద్ర ప్రభుత్వ నిధులచే నిర్మించిన హైమాస్ లైట్లను ప్రారంభించిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి గారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రం నుండి ఇచ్చిన నిదులు ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని 6 గ్యారంటీలు 420 హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అబివృద్ధి లేక కుంటుపడుతున్నాయని కేవలం కేంద్రం నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు దుర్గం వసంతరావు,ఎర్ర రాజేష్, మండల ఉపాధ్యక్షులు చికనం పద్మ ములుకుట్ల ప్రకాష్ దుర్గం సంతోష్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఖానాపూర్ ఎస్ఐ రాహుల్ గైక్ వాడ్



**ఖానాపూర్, జూలై 25 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను నీళ్లు పోసి కాపాడాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపా ధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, విడిసి సభ్యులు అడదెల మహేందర్, టీచర్లు కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య పాల్గొన్నారు.

# ప్రజలు భక్తి భావాన్ని అలవరుచుకోవాలి

*బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్*



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25 (ప్రజాజ్యోతి):** ప్రజలు భక్తి భావాన్ని అలవ రుచుకొని, ప్రశాంత వాతావ రణంలో జీవితం గడుపాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. అఖండ జ్యోతి ప్రారంభ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌లు పాల్గొన్నారు. ఈ రోజు తలమడుగు మండలంలోని ఖజ్జర్ల గ్రామంలో శ్రావణ మాసం ప్రారంభ నెల సంద ర్భంగా శ్రీ. సద్గురు శబరీ మాత అఖండ జ్యోతి ప్రారంభ కార్య క్రమంలో అదిలాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జోగు రామన్నతో కార్యక్ర మంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనం తరం కార్యక్రమాన్నీ ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గం అలవర్చుకొని ప్రశాంత వాతా వరణం కార్యక్రమలు నిర్వహించాలి అని అన్నారు ఆ శబరీ మాత ఆశీస్సులు ప్ర జలందరిపై ఉండా లని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అఖండ జ్యోతి ప్రారంభ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్‌లు పాల్గొన్నారు. ఈ రోజు తలమడుగు మండలం లోని ఖజ్జర్ల గ్రామం లో శ్రావణ మాసం ప్రారంభ నెల సందర్భం గా శ్రీ. సద్గురు శబరీ మాత అ ఖండ జ్యోతి ప్రారంభ కార్యక్ర మంలో అదిలాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జోగు రామన్న తో కార్యక్ర మంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కా ర్యక్రమాన్నీ ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గం అ లవర్చుకొని ప్రశాంత వాతా వరణం



కార్యక్రమలు నిర్వహించాలి అని అన్నారు ఆ శబరీ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిమండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ నిర్మూలనకు ప్రజ్వల ఎన్జీవో కృషి ప్రశంసనీయం

## మానవక్రమ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి ఏఎస్పీ చిత్తరంజన్






**జైనూర్, జూలై 25 (ప్రజాజ్యోతి):** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనుర్ మండల కేంద్రంలోని మానవ అక్రమ రవాణా నిర్మూలనకు అందరూ సహకరించాలని, సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. అక్రమ రవాణా నిర్మూలనకు ప్రజ్వల ఎన్జీవో చేసిన కృషి ప్రశంసనీయమని ఏఎస్పి చిత్తరంజన్ అన్నారు. పోలీస్ శాఖ,డిఆర్డిఏ, ఐసిడిఎస్, సహకారం తో ప్రజ్వల ఎన్జీవో ఆధ్వర్యంలో శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డులో నిర్వహించిన అవగాహన సదస్సుకు జైనూర్ సిఐ ఏల్పుల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ అవగాహన సదస్సుకు ఏఎస్పీ చిత్తరంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇతర రాష్ట్ర ముఠాలు మహిళలను అక్రమ రవాణా చేస్తూ మోసాలు చేస్తూ విక్రయించడం లాంటి నిర్మూల నకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ అవగా హన సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మోసపోకుండా మానవ అక్రమ రవాణా జరగకుండా చైతన్యవంతులు కావాలని ఎవరైనా గ్రామాల్లో కొత్త వాళ్ళు తిరిగితే సమాచారం అందించాలని మహిళలకు అన్యాయం జరిగితే 100 నెంబర్ కు డయల్ చేయాలని కోరారు. మహిళలు మోసపూరిత మాటలు నమ్మవద్దని ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే పోలీసులకు సంప్రదించాలని కోరారు. జై నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమత విశ్వనాత్ రావు పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లో మహిళలు మోసపోకుండా మానవ అక్రమ రవాణా జరగకుండా ఈ ప్రజల్లో చైతన్యవంతం చేయడానికి ఈ అవగాహన సదస్సు నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రజ్వల ఎన్జీవో ప్రతినిధులు హైమద్ అల్లి ప్రతినిధులు మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణా జరగకుండా తమ ఎన్జీవో తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తుందని ఇప్పటివరకు మహిళలు ఆక్రమణకు గురైన 300 మహిళలను వారి చెర నుండి విడిపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు మానవ అక్రమ రవాణా నిర్మూలన మా ఎన్జీవో లక్ష్మణ్ అన్నారు. అనంతరం మహిళలు విద్యార్థులతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి మానవ అక్రమ రవాణా నిర్మూలించాలని నినాదాలు చేశారు కొమురం భీమ్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జై నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంతరావు, ప్రజ్వల ఎన్జీవో ప్రతినిధులు చంద్రయ్య, సిరాజ్, సురేష్, డి ఆర్ డి ఎ డిపిఎం యాదగిరి సిఐ రమేష్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,తాసిల్దార్ ఆడబీర్షావ్, ఎంపీ ఓ మోహన్,ఈపీఎం రాజకుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిర, ఈజీఎస్ ఏపీవో నగేష్, ఎస్సైలు రవికుమార్, కృష్ణారావు, ప్రజ్వల ఎన్జీవో ఉద్యోగులు వివిధ శాఖల ఉద్యోగులు, పోలీసులు నాయకులు, జైనూర్ సిర్పూర్ యు లింగాపూర్ మండలాల ఐకెపి స్వయం సహాయక సంఘాల మహిళలు ,అంగన్వాడీ టీచర్లు, కేజీబీవీ పాఠశాలల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు

- ప్రత్యేకంగా ప్రతి ఫ్రై డే రోజున డ్రై డే కార్యక్రమం ఏర్పాటు
- ఆరోగ్యకరమైన మున్సిపాలిటీ నిర్మాణ దిశగా పని చేస్తున్నాము
- కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ ఎలుపుల రాజేందర్

**కాగజ్ నగర్ రూరల్, జూలై 25 (ప్రజా జ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించబడింది. మున్సిపల్ కమిషనర్ ఏలుపుల రాజేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది మున్సిపాలిటీలోని పలు వీధుల్లో పర్యటించారు. మురికి కాలువలు, కూలర్లు, ఇతర ఆవాస ప్రాంతాల్లో దోమలు నిలవ ఉన్న ప్రదేశాల్లో



వాటి నివారణ కోసం ప్రత్యేక రసాయనాలు ఉపయోగించారు. తద్వారా లార్వాలు ( దోమల గుడ్లు) చంపి వేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

## ఎంవిఐ తనిఖీ మూడు వాహనాల సీజ్



**ఖానాపూర్, జూలై 25 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శుక్రవారం ఎంవీఐ మహేందర్, ఏఎంవీఐ మూర్తుజా అలీలు చేపట్టిన తనిఖీల్లో పలు వాహనాలను సీజ్ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని మూడు ట్రాక్టర్లతో పాటు ఒక జేసీబి సీజ్ చేసి ఖానాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలు నడపరాదని డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన పక్క పత్రాలను ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేంద్ర తెలిపారు.

## యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు కలగవద్దు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇచ్చోడ పిఎసిఎస్ ఆకస్మిక తనిఖీ

**ఇచ్చోడ రూరల్, జూలై 25 (ప్రజాజ్యోతి):** ఇచ్చోడ మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఎసిఎస్) కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న యూరియా నిల్వలను, పాస్ యంత్రాన్ని, సంఘానికి సంబం ధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా యూరియా నిల్వలు కనీసం నాలుగు రోజులకు సరిపడే విధంగా





ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, నోటీసు బోర్డుపై ఎరువుల ధరలు , నిల్వల వివ రాలను స్పష్టంగా ప్రద ర్శించా లనీ, ఈ మేరకు సంఘ సెక్రట రీకి ఆదేశాలు జారీ చేశారు.

## టూ టౌన్ ఎస్సైగా కిరణ్ బాధ్యతలు



**బెల్లంపల్లి, జూలై 25 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సైగా సిహెచ్ కిరణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పర్యవేక్షణకు అన్ని వర్గాల వారితో మమేకమై కృషి చేస్తానని స్పష్టం చేశారు. గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



**బెల్లంపల్లి, జూలై 25 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్ సూచించారు. శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల్ టెక్స్ ఏరియా సెయింట్ మేరీస్ పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఏఎస్ఐ తిరుపతి ఉన్నారు.

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చొరవతో రూ.2.5 లక్షల చెక్కు అందజేత



**బెల్లంపల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి):** నెన్నెల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొయ్యడ తిరుపతి గౌడ్ చెట్టు పైనుండి పడిపోవడంతో గాయాలపాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బొమ్మెన హరీష్ గౌడ్ ద్వారా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి సమాచారం చేరగానే ఆయన చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2,50,000 ఎల్ఓసీ మంజూరయ్యింది. సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, బొమ్మెన హరీష్ గౌడ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి: తహశీల్దార్ తుకారాం



**సిరికొండ, జూలై 25 (ప్రజాజ్యోతి):** సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆశ్ర మ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలను శుక్రవారం సిరికొండ తాసిల్దార్ తుకారాం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహ సిల్దార్ తుకారాంమాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య భద్రతపై వివరించారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాలని, వంటకాలు ఎప్పటికప్పుడు వాడి వేడిగా పిల్లలకు వంటకాలు చేసి వడ్డించాలని సిబ్బందికి సూ చించారు. వానాకాలంలో పరి శుభ్రతను తప్పకుండా పాటిం చాలని, సీజనల్ వ్యదుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గు రించి తెలియజేశారు. అన్ని గదులు ముఖ్యంగా పిల్లలు ఉండే గదులు, వారు వాడే మ రుగు దొడ్లు కానీ స్నానం గదు లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ తదితర అన్నిటి శుభ్రత పైన తగుజాగ్రత్తలు తీసుకొని వాటిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం వి ద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచి చూశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడికి సన్మానం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ముక్రాబి, నవేగాం గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఇచ్చోడ రూరల్, జూలై 25 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. ఇచ్చోడ మండలం ముక్ర బీ, నవేగామ్ గ్రామాల్లో నిర్మిస్తు న్న ఇందిరమ్మ ఇళ్ల ను శుక్రవా రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సం దర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణ పనుల పురోగతిని పరిశీలిం చారు.పేద ప్రజల గృహ కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం క్రింద నేడు జరుగుతున్న నిర్మా ణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రతి గృహనిర్మాణం సమయ పూర్వకంగా, స్థానిక వాస్తవ పరిస్థితులకు అ నుగుణంగా, నాణ్యతతో కొన సాగాలని అధికారులను ఆదే శించారు. ముక్రా (బి), నవేగాం గ్రామాల్లో ఇప్పటివరకు పూర్తయిన, నిర్మాణంలో ఉన్న ఇళ్ల ను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలిం చి, లబ్ధి దారులతో మాట్లాడా రు. నిర్మాణంలో ఎదురవుతు న్న సవాళ్లను, స్థానిక సమస్య లను వివరంగా అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా సిమెంట్, ఇటుక వంటి నిర్మాణ సామగ్రి సరఫరాలో ఆలస్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా జిల్లాలోని లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని, పనుల విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా లబ్ధిదారుల ఆశలు నెరవేరేలా అధికారులు కట్టుదిట్టంగా చ ర్యలు తీసుకోవాలి" అని పేర్కొ న్నారు.నవేగాంలో మంజూరు ఇళ్లు 87 కాగా,గ్రౌండింగ్ కాగా 45, బేస్మెంట్ లెవెల్,27,రూఫ్ లెవెల్ 2 మాత్రమే నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు.లబ్ధిదారుడు కండిషన్ లకు అనుగుణంగా అనగా షార్ట్ కాలమ్స్‌తో, సిమెంట్ ఇటుక తో 400 స్క్వేర్ పిట్ కి మించకుండా ఇందిర మ్మ ఇంటిని నిర్మిస్తున్నందున లబ్ధిదారుడు గవాంకార్ సువర్ణ ను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. కలెక్టర్ వెంట ట్రై నీ కలెక్టర్ సలోని, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ అధికారులు, ఏఈలు, తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య పరిరక్షణ అవ గాహనకు ప్రోత్సాహం





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఇచ్చోడ రూరల్, జూలై 25 (ప్రజాజ్యోతి):** విద్యార్థులను మంచి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేందుకే నూతనంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కు ఆరోగ్యం పై అవగాహన కల్పిం చడం జరుగుతుందని అందు కు విద్యార్థుల ను మరింత ప్రో త్సహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ఇ చ్చోడ మండలంలోని ముక్రా (బి) గ్రామం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆరోగ్య పాఠశాల కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మంచి ఆరోగ్యం అలవాట్ల పై అవగా హన కల్పించారు. ఆరోగ్య విద్యపైమొత్తం ఆరు ప్రధాన అంశాలపై అవ గాహన కార్యక్రమాలు నిర్వ హించారు. విద్యార్థులు తాము తయారు చేసిన స్క్రిప్ట్‌ల ద్వా రా నాటక రూపంలో ఆరోగ్య పరిరక్షణ, శుభ్రత, పోషకాహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, అత్యవసర వైద్య సహాయం వంటి అంశాలపై విద్యార్థులకు,



గ్రామస్తులకు చైతన్యం కలిగించారు. అంతే కాకుండా, విద్యార్థులు గుండె పోటుకు గురైన సమయంలో ప్రదర్శించిన సిపిఆర్ టెక్నిక్ డెమో ప్రాముఖ్యత, ఆకస్మికం గా గుండె ఆగిన వ్యక్తికి ప్రాథ మిక చికిత్సగా ఉపయోగపడే ఈ టెక్నిక్ ను వైద్యాధికారులు నైపుణ్యంతో ప్రదర్శిం చారు. జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్న వ యస్సులోనే ఆరోగ్యంపై అవ గాహన పెరుగుతుందని అన్నా రు. విద్యార్థుల పాత్ర సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్య మై నదని, స్కూల్ స్థాయిలోనే ప్రా థమిక వైద్య నైపుణ్యాలను నే ర్పించడం మంచి ఆరంభం" అని అన్నారు. జడ్పీ సీఈఓ జితెందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి నరేందర్ రా థోడ్, జిల్లా విద్యాశాఖ అధికా రి ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఇచ్చో డ మండల ఉపాధి హామీ ఏపీ వో నరేందర్ గౌడ్, ఎమ్మార్వో సత్యనారాయణ, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీతో జాబ్ మేళాకు చేరుకున్న ఆత్రం సుగుణక్క







**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 25 (ప్రజాజ్యోతి):** నేషనల్, ఇంటర్నేషనల్ కంపెనీ ల్లో ఎవరికైతే ఉద్యోగం సాధిం చాలనే లక్ష్యం ఉందో వా రంద రికీ ఉద్యోగం కల్పించడానికి త న వంతు కృషి చేస్తానని తెలం గాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు రాలు ఆత్రం సుగుణ క్క తెలి పారు.శుక్రవారం ఉట్నూర్ మం డల కేంద్రంలోని జేసీఎన్ ఫంక్ష న్ హాల్లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సుగుణక్క క్యాంపు కార్యాలయం నుండి జేసిఎన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించా రు. ఆర్టీసీ బస్టాండ్, ఐబిచౌర స్తా, కేబి కాంప్లెక్స్ మీదుగా సా గిన ఈ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వ చ్చి సుగుణక్క నాయకత్వం జిందాబాద్, జై సుగుణక్క జై జై సుగుణక్క అంటూ నినాదా లు చేస్తూ పాల్గొన్నారు. జాబ్ మేళాకు భారీగా తరలివచ్చిన నిరుద్యోగులకు ఇలాంటి ఇ బ్బందులు కలగకుండా సుగు ణక్క టీం సభ్యులు దగ్గరుండి చూసుకున్నారు. పదవ తరగ తి, ఇంటర్మీడియట్, చదివిన విద్యార్థులకు కూడా ఈ జాబ్ మేళాలో అవకాశంకల్పించడం తో పాటు, ఉచిత భోజన సౌక ర్యం కల్పించ టంతో నిరుద్యో గులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.